మనం వరంగల్
ఉమ్మడి జిల్లా అనుబంధం

గురువారం, నవంబర్ 30, 2023 | పేజీలు :



# ప్రశాంతంగా పోలింగ్ నిర్వహణకు సకల ఏర్పాట్లు పూర్తి

**-జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిని పి ప్రావీణ్య**
**-జిల్లాలోని నర్సంపేట, వరంగల్ తూర్పు, వర్ధన్నపేట నియోజకవర్గాల పరిధిలోని 791 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ నిర్వహణ**
**-లింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు, దివ్యాంగులకు ప్రత్యేక ఏర్పాట్లు పూర్తి**
**-ప్రలోభాలకు గురికాకుండా ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి**





**వరంగల్, నవంబర్ 29, మనం ప్రతినిధి :** జిల్లాలోన్ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిని పి ప్రావీణ్య పేర్కొన్నారు. మంగళవారం ఏనుమాముల మార్కెట్ యార్డు లో ఏర్పాటు చేసిన డిఆర్సి కేంద్రాల ద్వారా వర్ధన్నపేట, వరంగల్ తూర్పు నియోజక వర్గాలలోని పోలింగ్ కేంద్రాలకు, నర్సంపేట నియోజక వర్గానికి సంబందించిన -మిగతా 2లో

## ప్రశాంత పోలింగ్
# నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

**- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి**
**-ములుగు నియోజకవర్గ పరిధిలో 303 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ నిర్వహణ.**
**-పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు, దివ్యాంగులకు ప్రత్యేక ఏర్పాట్లు పూర్తి.**
**-ప్రలోభాలకు గురికాకుండా ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి.**
**-డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల వద్ద పోలింగ్ సామాగ్రి పంపిణీ సమయంలో అప్రమత్తంగా ఉండాలి**
**ములుగు అసెంబ్లీ నియోజకవర్గం డిస్ట్రిబ్యూషన్ కేంద్రంను తనిఖీ చేసిన కలెక్టర్.**






ములుగు, నవంబర్ 29, మనం న్యూస్ : ములుగు జిల్లాలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి అన్నారు. బుధవారం కలెక్టర్, -మిగతా 2లో

# జిల్లాలో పోలింగ్ నిర్వహణకు సర్వం సిద్ధం

**-కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా నిరంతరం పర్యవేక్షణ**
**- ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య**



**జనగామ, నవంబర్ 29, మనం ప్రతినిధి :** అసెంబ్లీ ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య, జిల్లాలోని మూడు నియోజకవర్గాలు (098) జనగామ, (100)పాలకుర్తి (099)స్టేషన్ ఘనపూర్ లలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి జరుగుతున్న పనులపై రిటర్నింగ్ అధికారి కార్యాలయాలు పంపిణి కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో మూడు నియోజకవర్గాలలో జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర సాధారణ ఎన్నికల నిర్వహణ పై తీసుకోవలసిన చర్యలు, జాగ్రత్తలపై సంబంధిత అధికారులకు సూచనలు జారీ చేశారు. ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కేంద్రాలు, ఓటింగ్ ప్రక్రియ సజావుగా సాగడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. పంపిణీ కేంద్రాల ద్వారా ఎన్నికల సామాగ్రి పంపిణీ చేయడం జరుగుతుందని ఎన్నికల విధులలో పాల్గొని సిబ్బంది అధికారులకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు, జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయంలో ప్రత్యేక కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి -మిగతా 2లో

# పోలింగ్ ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు

**-కేంద్ర సాధారణ ఎన్నికల పరిశీలకులు షణ్ముగ రాజన్ రిటర్నింగ్ అధికారి షేక్ రిజ్వాన్ భాషా తో కలిసి డిస్ట్రిబ్యూషన్ పరిశీలన**
**-ఎన్నికల నిర్వహణకు చేపట్టిన ఏర్పాట్లను తెలియజేసిన ఆర్ఓ**



**వరంగల్, నవంబర్ 29, మనం ప్రతినిధి :** పోలింగ్ ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని కేంద్ర సాధారణ ఎన్నికల పరిశీలకులు షణ్ముగ రాజన్ అన్నారు. బుధవారం ఎనుమముల మార్కెట్ యార్డ్ లో కొనసాగుతున్న డిస్ట్రిబ్యూషన్ ప్రక్రియను సాధారణ పరిశీలకులు, ఆర్ఓ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్ఓ షేక్ రిజ్వాన్ భాషా ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లను గురించి తెలియజేస్తూ సాధారణ అసెంబ్లీ ఎన్నికల నిర్వహణలో భాగంగా గురువారం రోజున పోలింగ్ నిర్వహించుటకు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య ఆదేశాల మేరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని, నేడు (గురువారం) రోజున ఉదయం ఏడు నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు పోలింగ్ కేంద్రాల్లో ఓటు హక్కు వినియోగించు కోవచ్చునని, వరంగల్ (తూర్పు) నియోజకవర్గంలో మొత్తం 29 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారని ఓటింగ్ ప్రశాంతంగా జరుగుటకు పోలిటికల్ పార్టీలు, ప్రజలు సహకరించాలని, నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు -మిగతా 2లో

# ప్రశాంతంగా పోలింగ్ నిర్వహణకు సకల ఏర్పాట్లు పూర్తి



**మొదటి పేజీ తరువాయి...** పోలింగ్ మెటీరియల్ నర్సంపేట మార్కెట్ యార్డ్ డిఆర్‌సి సెంటర్ ద్వారా పోలీస్ భద్రత వాహనాలలో ఈవిఎం లతో సెక్టోరల్ అధికారులు, పోలింగ్ అధికారులు, ఇతర పోలింగ్ అధికారులతో ఆయా పోలింగ్ కేంద్రాలకు ప్రశాంతంగా తరలించడం జరిగిందన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో పోలింగ్ సిబ్బందికి పోలింగ్ సామాగ్రి పంపిణీ చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, ర్యాండమైజేషన్ ద్వారా పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన ఈవిఎం యంత్రాలను సదరు పోలింగ్ కేంద్రాల సిబ్బందికి అప్పజెప్పాలని, రిజర్వ్ ఈవీఎం యంత్రాలు, రిజర్వు పోలింగ్ సామాగ్రి సెక్టార్ అధికారుల వద్ద భద్రంగా ఉండాలని, సెక్టార్ అధికారులు, పోలింగ్ సిబ్బంది ఎన్నికల నియమ, నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని 3 అసెంబ్లీ ని ల పరిధిలో మొత్తం 791 పోలింగ్ కేంద్రాలలో 7 లక్షల 56 వేల 608 ఓటర్లు ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని అన్నారు. జిల్లా వ్యాప్తంగా 161 క్రిటికల్ పోలింగ్ కేంద్రాల్లో లైవ్ వెబ్ కాస్టింగ్ తో పాటు అధిక భద్రత సిబ్బందిని ఏర్పాటు చేశామని, 1506 మైక్రో అబ్జర్వర్లను, 963 పోలింగ్ ఆఫీసర్లు, 959 సహాయ పోలింగ్ అధికారులు, 1929 ఇతర పోలింగ్ అధికారుల ద్వారా పోలింగ్ నిర్వహిస్తామన్నారు మూడు నియోజకవర్గాలకు 1629 బ్యాలెట్ యూనిట్లు 987 కంట్రోల్ యూనిట్లు 1107 వివి ప్యాట్లు కేటాయించి కేంద్రాలకు తరలించడం జరిగిందన్నారు. జిల్లాలో 15 మహిళల ద్వారా నిర్వహించే మహిళ పోలింగ్ కేంద్రాలు, మూడు దివ్యాంగుల పోలింగ్ కేంద్రాలు, 15 మోడల్ పోలింగ్ కేంద్రాలు, మూడు యువ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఉన్న ఓటర్లందరూ తప్పనిసరిగా నవంబర్ 30 న జరిగే పోలింగ్ లో పాల్గొనేందుకు పోలింగ్ కేంద్రానికి వచ్చి, వారి ఓటు హక్కును వినియోగించు కోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ఓటర్లకు అవసరమైన త్రాగునీటి, టాయిలెట్ ఇతర వసతులు కల్పించామని అన్నారు. దివ్యాంగుల కోసం పోలింగ్ కేంద్రం వద్ద అవసరమైన ర్యాంప్, ట్రై సైకిళ్లు ఏర్పాటు చేశామని అన్నారు. వీరికి సహాయార్థం 18 ఏళ్ల లోపు గల 800 మంది విద్యార్థుల సేవలు వినియోగించు కొంటున్నామని అన్నారు. జిల్లాలోనీ పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేశామని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బలగాలను మోహరించామని తెలిపారు. జిల్లాలో అధిక పోలింగ్ శాతం నమోదయ్యే విధంగా విస్తృతంగా ఓటు ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించామని, జిల్లాలో అత్యధిక పోలింగ్ శాతం నమోదవుతుందని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్నికలలో మనం వేసే ఓటు మన భవిష్యత్తును నిర్దేశిస్తుందని, ఎటువంటి ప్రలోభాలకు గురి కాకుండా ప్రజలు ఆలోచించి, స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు.

## జిల్లాలో పోలింగ్...

**మొదటి పేజీ తరువాయి...**ప్రతిక్షణం అధికారులకు దిశా నిర్దేశం చేస్తూ పర్యవేక్షించారు. జనగామ జనరల్ అబ్జర్వర్ పి రమణ సరస్వతి, తో కలిసి జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన వీడియో సర్వేలను సిస్టం ద్వారా ఎఫ్ఎస్టి టీంల పనితీరు చెక్పోస్టుల నిర్వహణ పరిశీలించారు, నేడు జరగబోయే ఎన్నికలకు జిల్లాలో అన్ని విధాల సిద్ధంగా ఉన్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట జనగామ, పాలకుర్తి, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు రోహిత్ సింగ్, మురళీ కృష్ణ, రాంమూర్తి, ఎన్నికల విభాగం సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఆమ్‌స్టర్‌డామ్‌లో గొప్ప దేవుని వాక్యాన్ని అందించిన డాక్టర్ జాన్ వెస్లీ









**శ్రీనగర్ కాలనీ, నవంబర్ 29, మనం న్యూస్ :** నెదర్లాండ్ లోని ఆమ్‌స్టర్‌డామ్ లో దేవుని గొప్ప కదలిక ద్వారా డాక్టర్ జాన్ వెస్లీ ఫ్యూజన్ విజన్ ఇంటిమేషనల్ చర్చ్ లో దేవుని వాక్యాన్ని అందించారు. చాలా మంది వాక్యము, ప్రార్థనల ద్వారా దేవుని మహిమను అందుకుని పునరుద్ధరించబడ్డారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో విశ్వాసులు పాల్గొన్నారు.

### ప్రశాంత పోలింగ్

# నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి





**మొదటి పేజీ తరువాయి...** జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి, ములుగు అసెంబ్లీ నియోజకవర్గం ఎన్నికల సాధారణ పరిశీలకులు రత్నాకర్ ఝ లతో కలిసి ములుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రం ను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో పోలింగ్ సిబ్బందికి పోలింగ్ సామాగ్రి పంపిణీ చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, ర్యాండమైజేషన్ ద్వారా పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన ఈవిఎం యంత్రాలను సదరు పోలింగ్ కేంద్రాల సిబ్బందికి అప్పజెప్పాలని, రిజర్వ్ ఈవీఎం యంత్రాలు, రిజర్వుపోలింగ్ సామాగ్రి సెక్టార్ అధికారుల వద్ద భద్రంగా ఉండాలని, సెక్టార్ అధికారులు, పోలింగ్ సిబ్బంది ఎన్నికల నియమ, నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని కలెక్టర్ తెలిపారు. ములుగు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో మొత్తం 303 పోలింగ్ కేంద్రాలలో 2 లక్షల 26 వేల 366 ఓటర్లు ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని అన్నారు. జిల్లాలో ఉన్న ఓటర్లందరూ తప్పనిసరిగా నవంబర్ 30న జరిగే పోలింగ్ లో పాల్గొనేందుకు పోలింగ్ కేంద్రానికి వచ్చి, వారి ఓటు హక్కును వినియోగించు కోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ఓటర్లకు అవసరమైన త్రాగునీటి, టాయిలెట్ ఇతర వసతులు కల్పించామని అన్నారు. దివ్యాంగుల కోసం పోలింగ్ కేంద్రం వద్ద అవసరమైన ర్యాంప్, ట్రై సైకిళ్లు ఏర్పాటు చేశామని అన్నారు. జిల్లాలోనీ పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేశామని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బలగాలను మోహరించామని తెలిపారు. జిల్లాలో అధిక పోలింగ్ శాతం నమోదయ్యే విధంగా విస్తృతంగా ఓటు ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించామని, జిల్లాలో అత్యధిక పోలింగ్ శాతం నమోదవుతుందని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్నికలలో మనం వేసే ఓటు మన భవిష్యత్తును నిర్దేశిస్తుందని, ఎటువంటి ప్రలోభాలకు గురి కాకుండా ప్రజలు ఆలోచించి, స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారి అంకిత్, అదనపు కలెక్టర్ డి వేణు గోపాల్, ఆర్డిఓ కే సత్యపాల్ రెడ్డి, డిప్యూటీ స్పెషల్ కలెక్టర్ డివిస్ వెంకన్న, సంభందిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు



**మొదటి పేజీ తరువాయి...** 2, 54,641 మంది కలరని, అందులో పురుషులు 1,24,493, మహిళలు 1,29,810, ఉన్నారని, బుధవారం రోజున మార్కెట్ యార్డు గోదాం 11 లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్లో ఈవిఎం లు, వివి ప్యాట్ల పంపిణీ ఏర్పాట్ల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసిందని, మొత్తం సెక్టార్ లు 21, అందులో 3 రిజర్వు అని, 17 రూట్ లలో పోలింగ్ సిబ్బంది తోపాటు ఈవియం, వివి ప్యాట్ లను సంబంధిత పోలింగ్ కేంద్రాలకు పోలీసు భద్రతతో తరలించడం జరిగిందని, 230 పోలింగ్ కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్, 57 క్రిటికల్ పోలింగ్ స్టేషన్ లు, 110 మంది మైక్రో అబ్జర్వర్ల ను ఆలాట్ చేయడం జరిగిందని, పోలింగ్ అధికారులు 264, సహాయ పోలింగ్ అధికారులు 264, అదనపు పోలింగ్ అధికారులు 528 ఉన్నారని అన్నారు. మొత్తం పోలింగ్ సిబ్బంది 1056 ఉన్నారని అన్నారు. పోలింగ్ కు 575 బ్యాలెట్ యూనిట్స్, 287 కంట్రోల్ యూనిట్స్, వివి ప్యాట్ లు 322 లు వినియోగించడం జరుగుతుందని, నియోజకవర్గంలో 5 చొప్పున మోడల్ పోలింగ్ కేంద్రాలను, 5 మహిళ పోలింగ్ కేంద్రాలు, 1 పిడబ్ల్యుడి పోలింగ్ కేంద్రం, 1 యూత్ పోలింగ్ కేంద్రం లను ఏర్పాటు చేయడం జరిగిందని రిటర్నింగ్ అధికారి తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ఆర్‌డిఓ వాసు చంద్ర, సెక్రెటరీ విజయ లక్ష్మి, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు ఇక్బాల్, నాగేశ్వర్ రావు తోపాటు రెవిన్యూ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాని పరామర్శించిన జిల్లా మత్స్యశాఖ అధ్యక్షులు నీల రాజు



**లింగాల గణపురం, నవంబర్ 29, మనం న్యూస్ :** మండలంలోని జీడికల్ గ్రామంలో ముదిరాజ్ సొసైటీ అధ్యక్షులు నీల రాములు భార్య అనారోగ్యంతో మృతిచేందగా జనగాం జిల్లా మత్స్యశాఖ అధ్యక్షులు నీల రాజు బుధవారం పరామర్శించారు. నీల రాములు కుటుంబానికి అండగా ఉంటాం అన్నారు. ఇతని వెంట మండల అధ్యక్షులు నీల గోపాల్, సహాయ కార్యదర్శినీల రమేష్, కాశబోయిన ప్రభాకర్ ఉన్నారు.

## ఫ్లయింగ్ స్క్వాడ్ తనిఖీలు



**వర్ధన్నపేట, నవంబర్ 29, మనం న్యూస్ :** వర్ధన్నపేట మండలం బొక్కల గూడెం గ్రామ బిఆర్ఎస్ బూత్ కన్వీనర్ ఇంట్లో ఫ్లయింగ్ స్క్వాడ్ తనిఖీలు చేసి 7 లక్షల 50 వేల రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నారు. ఓటర్ల కు పంచడానికి నగదు సిద్ధం చేసినట్లు అనుమానం వ్యక్తం చేశారు. తక్కలపెల్లి వెంకటేశ్వరరావు, బత్తుల సాయి, మనోహర్ అనే ముగ్గురి పై కేసు నమోదు చేసిన వర్ధన్నపేట ఎస్ఐ ప్రవీణ్ కుమార్

## ఎలుగుబంట్ల కలకలం



**వర్ధన్నపేట, నవంబర్ 29, మనం న్యూస్ :** వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం దమ్మన్నపేట లో ఎలుగుబంట్ల కలకలం.. దారి తప్పి మూడు ఎలుగుబంట్లు ఏవిఎస్ రెడ్డి వ్యవసాయ క్షేత్రంలోకి రావడంతో వలలో చిక్కుకున్న ఓ ఎలుగుబంటి, వలలో చిక్కుకున్న పిల్ల ఎలుగుబంటి కోసం తల్లి ఎలుగుబంటి తల్లడింది. సంఘటన స్థలానికి అటవీశాఖ అధికారులు చేరుకున్నారు.



# స్టేషన్ ఘణపూర్ నియోజకవర్గంలో ఓటింగ్‌కు సర్వం సిద్ధం

### కలెక్టర్ శివలింగయ్య

**స్టేషన్ఘన్పూర్, నవంబర్ 29, మనం న్యూస్ :** స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గంలోని మొత్తం మండలాలు 09 మొత్తం ఓటర్లు: మంది2,49,155 పురుషులు మంది1,23,675 మహిళలు మంది1,25,479 ఇతరులు 01 మొత్తం పోలింగ్ స్టేషన్లు 290 పోలింగ్ టీం లు 290 పోలింగ్ సిబ్బంది, వివోలు 349 ఏపీఓ లు 349 ఓపిఓ లు 698 రూట్ సెక్టార్ అపిసర్లు 35 రిజర్వ్ సమస్యాత్మక కేంద్రాలు అసెంబ్లీ ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమాన్ని ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ శివ లింగయ్య పర్యవేక్షించి ఎన్నికలు సజావుగా జరిగేందుకు ఎన్నికల సిబ్బంది, ఎన్నికల ఈవిఎం లు ఇతర ఎన్నికల సామగ్రి పోలింగ్ కేంద్రాలకు సురక్షితంగా తరలించేందుకు పోలింగ్ పూర్తి చేసుకుని తిరిగి రేసిప్షన్ కేంద్రానికి




తిరిగిచేరుకునేందుకు తగిన సలహాలు సూచనలు జారీ చేసినారు. మంగళవారం కేంద్రంలోని అధికారులతో ఎన్నికల జనరల్ అబ్జర్వర్ రవీష్ గుప్త ఐఎ ఎస్గారు రిటర్నింగ్ అధికారి ఘనపూర్ యుక్తంగా ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని పరిశీలించారు. ఎన్నికల విధులు పడిన మైక్రో అబ్జర్వర్ లకు ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ను క్షుణ్ణంగా పరిశీలించాలని తగు సూచనలు జారీ చేసినారు. ఇట్టి సమావేశంలో ఎన్నికల జనరల్ అబ్జర్వర్ రిటర్నింగ్ అధికారి ఘన్పూర్ ఎన్నికల సహాయ రిటర్నింగ్ అధికారి ఘన్పూర్ నియోజకవర్గంలో విధులు నిర్వర్తించు మైక్రో అబ్జర్వర్ అధికారులు పాల్గొన్నారు.

అరో రామ్మూర్తి మాట్లాడుతూ ఉదయం నుండి సాయంత్రం వరకు అన్ని గ్రామాలకు బస్సులు వెళ్లే విధంగా ప్రణాళిక రూపొందించామని ఆయా గ్రామాలలో రేపటి రోజున ఓటింగ్ వేసేందుకు ప్రజలకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా టెంట్లో మంచినీటి లైటింగ్ గదులలో చీకటి ఉంటే లైటింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు. అదేవిధంగా పోలీసు వ్యవస్థను బందోబస్తు ఏర్పాటు చేశామని నిత్యం ఎటువంటి పర్యవేక్షణ జరుగుతుందని ఏ పోలింగ్ కేంద్రంలోనైనా ఇబ్బందులు వెంటనే సమాచారం అందిస్తే అక్కడికి వెళ్తామని వారు తెలిపారు ప్రజలు ఓటు హక్కును వినియోగించుకోవాలని ఉదయం నుండి జరిగే ఓటింగ్ లో పాల్గొని ఓట్లు వేయాలని వారు తెలిపారు. డిప్యూటీ తాసిల్దార్ హరిప్రసాద్ అధికారులు పాల్గొన్నారు

# పాపం ప్రభుత్వ ఉద్యోగుల ఆకలి కేకలు

**-ఎన్నికల సామాగ్రి తరలింపు కేంద్రాల వద్ద అరకొర వసతులు**

**-భోజన వసతులు లేక ఉపాధ్యాయుల కష్టాలు**

**-కాలి ప్లేట్లతో ఉపాధ్యాయుల నిరసన**

**-అన్నం లేక గడ్డ పెరుగుని భోజనంగా వాడుకున్న ఉపాధ్యాయులు**

**జనగామ, నవంబర్ 29, మనం ప్రతినిధి :** అసెంబ్లీ ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఏర్పాటుచేసిన ఎన్నికల సామాగ్రి తరలింపు కేంద్రం వద్ద ఎన్నికల



రిటర్నింగ్ అధికారులు ఏర్పాటుచేసిన అరకొర భోజన వసతులతో కడుపు మాడ్చుకుంటు డ్యూటీలు చేసే పరిస్థితి ఏర్పడింది. జనగామ జిల్లా వ్యాప్తంగా జిల్లా కేంద్రంలోని గురుకుల పాఠశాలలో నియోజకవర్గ ఎన్నికల సామాగ్రి తరలింపుకై వచ్చిన ఉద్యోగులకు నీటి ,భోజన వసతి సరైన సమయానికి ఏర్పాటు చేయకపోవడంతో పలు ఇబ్బందులు పడుతూ కడుపు మార్చుకుంటూ కుర్చీలలో కునుకు తీస్తున్నారు. సుమారుగా 1200 మంది ఉద్యోగులకు ఏర్పాటు చేయవలసిన భోజన వసతి 500 మందికి ఏర్పాటు చేయటంతో ఆకలితో ఉన్న ఉద్యోగులు ఒక్కసారిగా రావడంతో పలు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. అన్నం ఉంటే కూరలు లేక కూరలు దొరికితే అన్నం లేక ఇబ్బంది పడి కాలి ప్లేట్లతో నిరసన తెలిపారు. కొందరు ఉపాధ్యాయులు గడ్డ పెరుగునే భోజనంగా సరిపుచ్చుకొన్నారు. పలు ఆరోగ్య సమస్యలతో ఉన్న ఉపాధ్యాయులు భోజనం కోసం హొటళ్లను ఆశ్రయించవలసిన పరిస్థితి ఏర్పడింది. దీంతో కొందరు ఉద్యోగులు కాలి ప్లేట్లతో నిరసన తెలిపి వెళ్లిపోయారు. దూర ప్రాంతాల నుండి ఎన్నికల సామాగ్రి తరలింపు కేంద్రంకు వచ్చిన ఉద్యోగులకు మధ్యాహ్నం మూడు దాటిన భోజన వసతి సరైన సమయానికి పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయకపోవడంతో అన్నం దొరకక సల్ల తాగి సరిపుచ్చుకున్నారు. అన్నం తినడానికి కూరలు దొరకకపోవడంతో అన్నం అక్కడే వదిలి పెట్టి పోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

# పల్లా గెలుపు కోసం 108 కొబ్బరికాయలతో ప్రత్యేక పూజలు

**జనగామ, నవంబర్ 29, మనం ప్రతినిధి :** స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయంలో బిఆర్ఎస్ నాయకులు ధర్మపురి శ్రీనివాస్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి భారీ మెజారిటీతో విజయం సాధించాలని 108 కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు చింతకింది మల్లేష్, సౌద మహేష్, రఘు, ఠాకుర్, సుల్తాన్, గోవింద్ రెడ్డి, ఈగం శ్రీనివాస్, కొండ కిరణ్, రమేష్, మదూరి రాజు తదితరులు పాల్గొన్నారు.



## నేడు జరిగే ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాట్లు

**-డిసిపి సీతారాం**




**పాలకుర్తి, నవంబర్ 29, మనం న్యూస్ :** నేడు నియోజకవర్గంలో జరిగే ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు జనగామ డిసిపి సీతారాం అన్నారు. బుధవారం నియోజక వర్గం లో జరగబోవు ఎన్నికల ప్రక్రియలో ఏర్పాట్ల ను పరిశీలించిన అనంతరం వారు మాట్లాడుతూ వర్ధన్నపేట ఏసిపి ఎన్నికల నోడల్ అఫిసర్ రఘుచందర్ పాలకుర్తి వర్ధన్నపేట సిఐ ల పర్యవేక్షణలో దాదాపు 900 మంది పోలీసులు కేంద్ర సాయుధ బలగాలతో బందోబస్తు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. వాటికీ సంబంధించిన బందోబస్తు పర్యవేక్షించుటకు డిసిపి జోన్ బి సీతారాం ఆధ్వర్యంలో ప్రత్యేక బలగాలతో సిబ్బందితో మాట్లాడి దిశా నిర్దేశం చేశారు. ఎలక్షన్ లలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 144 సెక్షన్ అమల్లో ఉన్నందున ప్రజలు ఓటర్లు సహకరించి ఎన్నిక ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయడానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనగామ జోన్, పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల ఎస్ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.

## పాలకుర్తి శ్రీ సోమేశ్వర ఆలయంలో వైభవంగా 'ఆరుద్రోత్సవం

**-ఆవు పాలు తో ఏకాదశ రుద్రాభిషేకం**



**పాలకుర్తి, నవంబర్ 29, మనం న్యూస్ :** స్వయంభు శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో బుధవారం కార్తీక మహోత్సవంలో భాగంగా ఆరుద్ర నక్షత్రం పురస్కరించుకొని 'ఆరుద్రోత్సవం అర్చకుల వేద మంత్రోచ్ఛారణల కార్యక్రమం మేళతాళాల మధ్య మహా వైభవంగా నిర్వహించడం జరిగినది. సాయంత్రం నాలుగు గంటల నుండి రాత్రి 7:30 గంటల వరకు ఏకాదశ రుద్రాభిషేకం ఆవు పాలు 108 లీటర్ల తో అభిషేకం, గర్భాలయ దీపోత్సవం, పుష్పాలంకరణ, విశేష నీరాజనములు, మంత్రపుష్పము, తీర్థప్రసాద వితరణ. వైభవంగా నిర్వహించారు.ఈ ఆరుద్రోత్సవం కార్యక్రమం భక్తులు పాల్గొని కనులారా తిలకించి తరించారు. శ్రీరామదాసు భజన మండలి ఆధ్వర్యంలో భజన బృందాలుభజన బృందాలచే నిర్వహించిన భజనలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ లక్ష్మీ ప్రసన్న, అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావు




**పాలకుర్తి, నవంబర్ 29, మనం న్యూస్ :** పాలకుర్తి మండలం అయ్యంగారిపల్లి గ్రామానికి చెందిన యువజన నాయకుడు మారోజు యశ్వంత్- స్వాతిల కూతుళ్లు గాన్విక, జ్ఞాన్విక ల పుట్టిన రోజు వేడుకకు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సతీమణి ఉషా దయాకర్ రావు హాజరై చిన్నారులను ఆశీర్వదించారు.

# పర్వతగిరి మండలంలో బిఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్





**-కాంగ్రెస్‌లో చేరిన మాజీ ఎంపీపీ, ఎంపీటీసీ, వార్డ్ మెంబెర్స్, ముఖ్య నాయకులు**

**పర్వతగిరి, నవంబర్ 29, మనం న్యూస్ :** మండలంలో బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. మంగళవారం వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కేఆర్ నాగరాజు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అబ్రపూరి వెంకటేశ్వర్లు, మండల నాయకుడు పల్లెపాటి శాంతి రతన్ రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలు మెచ్చి దౌలత్ నగర్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ భాజీ, బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎంపీటీసీ దూజ రవి, దౌలత్ నగర్ బిఆర్ఎస్ పార్టీ కీలక నేత దొనికి కొమురయ్య కుమారులు ధోనీకి రవి, రాజేందర్, 5 వ వార్డు మెంబర్ బర్ల స్వప్న ప్రవీణ్, 6 వ వార్డు మెంబర్ బర్ల వెంకన్న, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాలోత్ రవి తోపాటు బర్ల ఎల్లయ్య, ఐలపాక వెంకన్న, ఐలపాక బాబు, బర్ల అరుణ్, బర్ల స్వామి, బర్ల యాకన్న, ముక్కల రాజేందర్, అజ్మీరా తండా బిఆర్ఎస్ నాయకులు అజ్మీరా విజయ్, అజ్మీరా గురు, అజ్మీరా ప్రశాంత్ పెద్ద, అజ్మీరా ప్రశాంత్ చిన్న, ప్రశాంత్, అజ్మీరా భాస్కర్, అజ్మీరా రాజేందర్ ఎమ్మెల్యే అభ్యర్థి నాగరాజు స్వగృహంలో కాంగ్రెస్ లో చేరారు. ఈ మేరకు ఆయన పార్టీలో చేరగా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కేఆర్ నాగరాజ్ కు పూల బోకె అందజేసి శాలువాతో సత్కరించారు. వర్ధన్నపేట నియోజకవర్గంలో భారీ మెజార్టీతో కాంగ్రెస్‌ను గెలిపించేందుకు చేతి గుర్తుకు ఓటు వేసి ఆదరించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కత్తుల శ్రీనివాస్, మండల సీనియర్ నాయకులు ధోనికి అశోక్, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వెబ్ కాస్టింగ్ ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి






**-తుది దశ ఏర్పాట్లలో వంద శాతం పక్కాగా ఏర్పాట్లు ఉండాలని ఆదేశం.**

**-సర్వైలెన్స్ లోపాలు లేకుండా చూడాలని బాధ్యులకు సూచన**

**ములుగు, నవంబర్ 29, మనం న్యూస్ :** ఎన్నికల ప్రక్రియలో అత్యంత కీలకమైన పోలింగ్ రోజున వెబ్ కాస్టింగ్ సక్రమంగా, సంపూర్ణంగా జరిగేలా సంబంధిత బాధ్యులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారిని, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. గురువారం ఉదయం ప్రారంభం కానున్న పోలింగ్ ప్రక్రియకు సంబంధించి తుది పర్యవేక్షణను బుధవారంకలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన వెబ్ కాస్టింగ్ కేంద్రంను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పోలిం గ్ ప్రక్రియకు సంబంధించిన ఏర్పాట్లు వంద శాతం పక్కాగా ఉండాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఎన్నికల వాహనాలకు సంబంధించిన వాహనాల్లోని జీపీఎస్ ట్రాకింగ్, సర్వైలెన్స్ ప్రక్రియ, పోలింగ్ సిబ్బంది, వారి విధుల నిర్వహణలో సంబంధిత నోడల్ అధికారులు పూర్తి అలర్ట్‌గా ఉండాలని స్పష్టం చేశారు. పోలింగ్ ప్రక్రియకు సంబంధించిన నివేదికలను సమయానుసారంగా పంపించాలని సూచించారు. వెబ్ కాస్టింగ్ నోడల్ అధికారిని వినోద, ఈడి ఎం దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నాగరాజును అత్యధిక మెజార్టీతో గెలిపించండి



**కాజీపేట, నవంబర్ 29, మనం న్యూస్ :** బీసీ కులాల జనాభా గణనకు మొగ్గుచూపని బిజెపి,బిఆర్ఎస్ ప్రభుత్వాలకు బుద్ధి చెప్పుటకు ప్రజలు సిద్ధమైనారని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు, ఆల్ ఇండియా వడ్డెర సంఘం జాతీయ గౌరవాధ్యక్షుడు ఆలకుంట్ల ఎల్లయ్య తెలిపారు. మడికొండ లోని కాంగ్రెస్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి పరిపాలన చేస్తున్న రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు బీసీల కుల గణన చేయకుండా ఉన్నత కులాల కొమ్ముగాస్తున్నందుకు అసెంబ్లీ ఎన్నికల అవకాశాన్ని బీసీ ఓటర్లు ఉపయోగించుకొని ప్రభుత్వాలకు గుణపాఠం చెప్పుటకు సిద్ధమయ్యాయని ఆయన తెలిపారు. నేడు (30వ) జరిగే శాసనసభ ఎన్నికలలో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని 12 నియోజకవర్గాలను కూడా కాంగ్రెస్ పార్టీ పూర్తి మెజార్టీతో గెలుస్తుందని ఆయన తెలిపారు. వర్ధన్నపేట నియోజకవర్గంలో ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, మాజీ కార్పొరేటర్ తొట్ల రాజు కృషితో 40,000 ఓట్ల భారీ మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థి నాగరాజు గెలుస్తున్నారని ఆయన తెలిపారు. గత నెల రోజుల నుండి ఉమ్మడి వరంగల్ జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో ప్రచారంలో పాల్గొనగా ప్రజల స్పందన ఎంతో బాగా ఉందని, బిఆర్ఎస్, బిజెపి ప్రభుత్వాలు చేస్తున్న మోసపూరితమైన వాగ్దానాలను ప్రజలు నమ్మడం లేదని, బిఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు బై బై చెప్పే రోజు వచ్చిందని ఆయన తెలిపారు.కాంగ్రెస్ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ ప్రకటించిన 6 గ్యారెంటీ పథకాలకు ప్రజల స్పందన బాగా ఉందని ఓటర్లు విశ్వసిస్తున్నారని ఆయన తెలిపారు. డబ్బుల సంచులతో ఓటర్లను కొనే కార్యక్రమానికి బిఆర్ఎస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టుతున్నదని దీనిని ప్రజలు గమనించి కాంగ్రెస్ పార్టీకి తమ పూర్తి మద్దతు తెలిపి చేతి గుర్తుపై ఓటు వేయాలని ఓటర్లకు ఆయన విజ్ఞప్తి చేశారు.